స్కోడా కార్లు ప్రియం

ముంబై, డిసెంబర్ 17: స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.

కియా స్క్రాపింగ్ రాయితీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: పాత వాహనాలను తుక్కు చేసేవారికి ప్రత్యేక రాయితీ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది కియా . పాత వాహనాలను తుక్కు లేదా ఎక్స్ఛేంజ్ చేసుకునే వారికి 1.5 శాతం లేదా రూ.20 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. తుక్కు వాహనాలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలకు అదనంగా ఈ రాయితీ ఇస్తున్నట్లు కియా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హర్దీప్ సింగ్ తెలిపారు.

మార్కెట్లకు ఫెడ్ గుబులు

అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు • 81వేల దిగువకు సెన్సెక్స్

1,064 పాయింట్లు డౌన్ • 332 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

ముంబై, డిసెంబర్ 17: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ వరుస నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష నేపథ్యంలో మదుపరులు ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే మెజారిటీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో మంగళవారం సూచీలకు భారీ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,064.12 పాయింట్లు లేదా 1.30 శాతం క్షీణించి 81వేల మార్కుకు దిగువన 80,684.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 1,136.37 పాయింట్లు పతనమైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 332.25 పాయింట్లు లేదా 1.35 శాతం పడిపోయి 24,336 వద్ద నిలిచింది. సోమవారం కూడా సెన్సెక్స్ 384.55 పాయింట్లు, నిఫ్టీ 100.05 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే.

ఊగిసలాటలో..

క్రయవిక్రయాల నడుమ మదుపరులు ఊగిసలాటకు లోనయ్యారు. దీని వెనుకున్న కారణాలను విశ్లేషిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లు ద్రవ్యసమీక్షలు చేసి వడ్డీరేట్లపై నిర్ణయాలను ప్రకటించబోతున్నాయి. దీంతో స్టాక్, బాండ్ మార్కెట్లతోపాటు పెట్టుబడి తీరుతెన్నులు ప్రభావితం కానున్నాయి. గతంలో వడ్డీరేట్లను తగ్గించినప్పటికీ.. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ఇకపై వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచవచ్చన్న అంచనాలు మదుపరులను భయపెడుతున్నాయి. కాగా, జపాన్, ఇంగ్లాండ్ బ్యాంకులు ఇప్పుడున్న వడ్డీరేట్లనే కొనసాగించే వీలుందంటున్నారు. మరోవైపు భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు అదేపనిగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా మెజారిటీ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే కదలాడటం కూడా దెబ్బతీసింది. ఉదయం ఆరంభం నుంచే మార్కెట్లు నష్టాల్లో కదలాడాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రధాన షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. టెలికం సూచీ అత్యధికంగా 2.18 శాతం పడిపోయింది.

5 లక్షల కోట్లు ఆవిరి

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో దేశ, విదేశీ మదుపరుల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,92,644.06 కోట్లు తగ్గి రూ.4,55,13,913.24 కోట్లకు క్షీణించింది. రెండు రోజుల్లో సుమారు 6 లక్షల కోట్లు ఆవిరైంది.

నష్టాలకు ప్రధాన కారణాలు

- సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యసమీక్ష నిర్ణయాలపై భయాలు
- లాభాల స్వీకరణలో మదుపరులు
- తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు
- అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు
- ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి

అంబుజాలోకి సంఘీ, పెన్నా

విలీనం చేయనున్న అదానీ గ్రూప్

ఏకం కానున్న సిమెంట్ తయారీ సంస్థలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

విలీనం ఇలా..

ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

గట్టి పోటీ

సంఘీ, పెన్నాల విలీనంతో ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌కు మార్కెట్‌లో ఉత్పత్తి, అమ్మకాలు, కార్యకలాపాల దృష్ట్యా గట్టి పోటీని ఇవ్వడానికి వీలవుతుందని కూడా అదానీ గ్రూప్ యోచిస్తున్నది. కాగా, 2022 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ దాదాపు రూ.51,000 కోట్లతో అంబుజా సిమెంట్స్‌ను కొన్న సంగతి విదితమే. ఇక ఏసీసీ లిమిటెడ్‌లో అంబుజా సిమెంట్స్‌కు 51 శాతం వాటా ఉన్నది. రూ.31,000 కోట్లతో మరో 26 శాతం అదనపు వాటానూ కొనేందుకు సిద్ధమయ్యారు.

మహీంద్రాతో కోరమాండల్ జట్టు

హైదరాబాద్, డిసెంబర్ 17: ప్రముఖ ఎరువులు తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్..డ్రోన్ ద్వారా పిచికారీ సేవలను మరిన్ని రాష్ట్రాలకు విస్తరించడానికి మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూపునకు చెందిన కృష్-ఈ తో జట్టుకట్టింది. వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారీ చేసుకోవడానికి వీలుపడనున్నది. ప్రస్తుతం ఈ సేవలు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ అధికారి అమీర్ అల్వీ తెలిపారు.

కవాసాకి బైకులపై భారీ రాయితీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: ద్విచక్ర వాహన సంస్థ కవాసాకి.. ఇయర్ ఎండ్ రాయితీలు ప్రకటించింది. ఈ నెల చివరి వరకు అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ల కింద గరిష్ఠంగా రూ.45 వేల వరకు రాయితీ ఇస్తున్నది. ఈ ఆఫర్లు ఎంపిక చేసిన జెడ్900, నింజా 650, వెర్సీ 650, నింజా 500, నింజా 300 మాడళ్లకు వర్తించనున్నదని పేర్కొంది. ఈ నెల చివరి వరకు ఉన్న స్టాక్స్ మాత్రమే ఈ రాయితీ ఉంటుందని తెలిపింది. ఇతర పోటీ సంస్థలకు చెందిన వాహనాల కంటే కంపెనీ బైకుల ధరలు అధికంగా ఉండటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపడం లేదని గ్రహించిన సంస్థ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది.

నా పర్మిషన్ లేకుండా ఎలా ఇచ్చారు?

- కోడెల పంపిణీపై కలెక్టర్ సీరియస్
- తన ఆమోదం లేకుండా మూడో దశ పంపిణీ ఎలా చేశారని నిలదీత
- నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- పంపిణీ చేసిన 1975 పశువుల పరిస్థితిపై 20 నాటికి రిపోర్ట్ ఇవ్వాలని హుకుం
- గోశాల, కోడెల పంపిణీపై సమీక్ష
- 'నమస్తే తెలంగాణ' కథనాలపై స్పందన

మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కరీంనగర్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : వేములవాడ ఆలయ కోడెల పంపిణీలో అక్రమాలు జరగకుండా ఉండేందుకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ వేసినా ఆలయ అధికారులు తనకు తెలియకుండానే మూడో దశ కోడెల పంపిణీ ఎలా చేశారని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆగ్రహం వ్యక్తంచేశారు. తన ఆమోదం లేకుండా మూడో దశలో 188 కోడెల పంపిణీ ఎలా చేశారని ప్రశ్నిస్తూ దీనిపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ నెల 7న 'రాజన్న కోడెలు కోతకు!?' శీర్షికన మొదలు పెట్టి.. నమస్తే తెలంగాణ ప్రధాన సంచికలో వరుస కథనాలు ప్రచురించింది. ఈ విషయంలో దేవాదాయ శాఖ మంత్రి ఓ రకంగా.. అధికారులు మరో రకంగా మాట్లాడటాన్ని ఎండగట్టి, ఈ వ్యవహారంలో మొత్తం తీగలాగి కబేళాకు కోడెలను అమ్మింది వాస్తవమేనని తేల్చిచెప్పింది. ప్రస్తుతం ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుండటంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వేములవాడ ఆలయ, గోశాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. గోశాలకు కోడెల పంపిణీకి కలెక్టర్ అనుమతి తప్పనిసరి ఉండాలని, అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పంపిణీ చేయరాదని హెచ్చరించారు. ఇదే సమయంలో కోడెల పంపిణీకి సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 1,975 పశువులను గోశాల నుంచి పంపిణీ చేశామని, వీటిలో మొదటి దశ 1,278 కోడెలు, 75 ఆవులు, రెండో దశ 389 కోడెలు, 45 ఆవులు, మూడో దశ 188 కోడెలు పంపిణీ చేశామని అధికారులు వివరించారు. మొదటి, రెండు దశలకు మాత్రమే కలెక్టర్ అనుమతి తీసుకొని పంపిణీ చేయగా, మూడవ దశ అనుమతి లేకుండా ఎలా చేశారని అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల నుంచి పంపిణీ చేసిన 1,975 పశువుల స్థితిగతులపై ఈ నెల 20 వరకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పశువుల పంపిణీ సమయంలో వాటికి ట్యాగ్ చేయాలని, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, పోలీస్ సిబ్బంది విచారించి రైతులను ఎంపిక చేసే వరకు గోశాల నుంచి పశువులను పంపిణీ చేయవద్దని స్పష్టంచేశారు. రోజూ ఆలయ గోశాలలు, ఆలయ ఆవరణలోని కోడెలు, ఆవులు ఇతర పశువుల వివరాలు తెలుపాలని చెప్పారు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులపై ప్రతివారం సమీక్ష ఉంటుందని తెలిపారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఆలయ ఇన్‌చార్జి ఈవో రాజేశ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీపీఆర్‌వో శ్రీధర్, వేములవాడ తహసీల్దార్ మహేశ్ పాల్గొన్నారు.

రుణమాఫీ పేరిట సర్కార్ మాయమాటలు

- చాలామందికి రుణం మాఫీ కాలేదు
- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- కురవిలో రైతు దీక్షకు సంఘీభావం

దీక్షకు మద్దతు తెలుపుతున్న రెడ్యానాయక్

కురవి, డిసెంబర్ 17: రైతులకు రూ.2 లక్షల వరకు రుణం మాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి మాయమాటలు చెబుతున్నాడని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ విమర్శించారు. రుణ మాఫీకాని వారు ఇంకా చాలామంది ఉన్నారని తెలిపారు. వారిని పట్టించుకోకుండా వంద శాతం రుణ మాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లికి చెందిన దళిత రైతు గత రెండు రోజులుగా మండల కేంద్రంలో రైతు సహదేవ్ చేపట్టిన నిరసన దీక్ష మూడో రోజుకు చేరుకుంది. మంగళవారం శిబిరానికి వచ్చి రైతుకు సంఘీభావంగా దీక్షలు కూర్చున్న రెడ్యానాయక్ మాట్లాడుతూ.. దళిత పేద రైతు సొసైటీలో తీసుకున్న రుణం రూ.83 వేలు ప్రభుత్వం మాఫీ చేయలేదని అన్నారు. రుణమాఫీ పేరిట రేవంత్‌రెడ్డి రైతులను మభ్యపెడుతున్నాడని దుయ్యబట్టారు. హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత రైతులు, మహిళలు ఎవరూ గుర్తుకు రావడం లేదని మండిపడ్డారు. అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు.

ఖనిజ సంపద కోసమే ఎన్‌కౌంటర్లు

- కార్పొరేట్ కంపెనీల కోసం మావోయిస్టుల అణచివేత
- ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్

హిమాయత్‌నగర్, డిసెంబర్17: ఛత్తీస్‌గఢ్‌లోని ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్లు మొదలుపెట్టాయని ప్రొఫెసర్ హరగోపాల్ ఆరోపించారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ జీ లక్ష్మణ్, సీఎల్‌సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావుతో కలిసి ఆయన మాట్లాడారు. నారాయణపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపద కట్టబెట్టేందుకే ఈ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపించారు. మనిషి ప్రాణాలు కాపాడేందుకే రాజ్యాంగం ఉందని గుర్తుచేశారు. ఎన్‌కౌంటర్లతో ఆదివాసీల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లను వ్యతిరేకిస్తూ బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకురాలు అనురాధ, శ్రామిక స్పందన కార్యదర్శి షేక్ షావలి పాల్గొన్నారు.

నారాయణలో విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)/ హయత్‌నగర్: హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడో తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా, రేవల్లి మండలంలోని శానాయిపల్లికి చెందిన పండగ మధుసూదన్‌రెడ్డి కుమారుడు లోహితస్వరెడ్డి(12) ఈ ఏడాది నారాయణ స్కూల్‌లో ఏడో తరగతిలో చేరాడు. అదే స్కూల్‌కు చెందిన హాస్టల్‌లోనే ఉంటూ చదువుతున్నాడు. రెండు నెలల క్రితం తాను హాస్టల్‌లో ఉండలేనని తల్లిదండ్రులకు తెలిపాడు. ఏడో తరగతి పూర్తయ్యే వరకు ఆగాలని వారు సూచించారు. మనస్తాపానికి గురైన లోహితస్వరెడ్డి సోమవారం రాత్రి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. యా జమాన్యం ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

అరుణోదయ గౌరవాధ్యక్షురాలిగా విమలక్క

- సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాఖ్య 50 వసంతాలను పురస్కరించుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలిగా విమలక్కను ఎంపిక చేశారు. తెలంగాణ అధ్యక్షుడిగా ఏపూరి మల్సూర్, ప్రధాన కార్యదర్శిగా పోతుల రమేశ్, ఉపాధ్యక్షులుగా సీ అనితాకుమారి, ఎస్ ప్రభాకర్, సురేశ్, సహాయ కార్యదర్శులుగా రాకేశ్, నూతన్, కోశాధికారిగా భాస్కర్‌నాయక్, కార్యవర్గసభ్యులుగా చిన్నన్న, రామన్న పాల్, తుడుం స్వామి, హరికృష్ణ, కుర్తె లింగం, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లోన్‌యాప్ వేధింపులకు యువకుడి బలి

ఆన్‌లైన్ బెట్టింగ్‌తో మరొకరి ఆత్మహత్య

మద్ది గంగాధర్ (ఫైల్), మరుపట్ల హనూక్

రామాయంపేట/వర్ధన్నపేట, డిసెంబర్ 17: లోన్‌యాప్ వేధింపులు భరించలేక ఒకరు, ఆన్‌లైన్ బెట్టింగ్‌తో ఆర్థికంగా నష్టపోయి మరో యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు ఇలా.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాలకు చెందిన మద్ది గంగాధర్ (28) ఆన్‌లైన్ లోన్‌యాప్‌లో రూ.3.20లక్షల రుణం తీసుకున్నాడు. అందులో రూ.1.20లక్షలు వాయిదాల్లో చెల్లించాడు. గడువు దాటిపోవడంతో ఆన్‌లైన్ లోన్ యాప్ వారు డబ్బులు చెల్లించాలంటూ మొబైల్‌కు వాట్సాప్ మెసేజ్‌లు పంపారు. డబ్బులు కట్టకపోతే ఆస్తులను జప్తు చేస్తామని, కేసులు పెడతామని బెదిరించడంతో గంగాధర్ ఆందోళనకు గురయ్యాడు. మూడు రోజుల క్రితం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

బెట్టింగ్‌లో 8 లక్షలు పోగొట్టుకొని..

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన మరుపట్ల హనూక్ (30) పెట్రోల్ బంకులో పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. ఏపీలోని వైజాగ్‌కు చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లో పరిచయమయ్యాడు. అతడితో బెట్టింగ్ ఆడుతూ క్రమంగా రూ.8 లక్షల వరకు అప్పు చేసి డబ్బులు పోగొట్టుకున్నాడు. మనోవేదనకు గురైన హనూక్ రెండు రోజుల క్రితం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు.

రెండో గన్ సరెండర్ చేసిన మోహన్‌బాబు

- విష్ణుపై మనోజ్ ఆరోపణలను ఖండించిన తల్లి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): టాలీవుడ్ నటుడు మోహన్‌బాబు తన రెండో గన్‌ను హైదరాబాద్‌లో పోలీసులకు అప్పగించాడు. ఇటీవల జల్‌పల్లిలో మోహన్‌బాబు ఇంటి వద్ద చోటు చేసుకున్న వివాదం గొడవలకు దారితీయడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో మోహన్‌బాబు తన లైసెన్స్‌డ్ గన్‌ను సరెండర్ చేయాలని రాచకొండ పోలీసులు ఆదేశించారు. ఇప్పటికే ఓ గన్‌ను ఏపీలోని చంద్రగిరి ఠాణాలో అప్పగించిన మోహన్‌బాబు.. తాజాగా స్పానిష్ మేడ్ గన్‌ను మంగళవారం పీఏ ద్వారా ఫిలింనగర్ పోలీసులకు సరెండర్ చేయించారు.

మనోజ్ ఆరోపణలు తప్పు: నిర్మల

మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణు ఇటీవల తన అనుచరులతో జల్‌పల్లిలోని ఇంటికి వచ్చి జనరేటర్‌లో చక్కెర పోశాడని, తద్వారా ప్రమాదాన్ని సృష్టించేందుకు కుట్ర చేశాడని చిన్న కుమారుడు మంచు మనోజ్ చేసిన ఆరోపణలను ఆయన తల్లి నిర్మల ఖండించారు. నిర్మల మంగళవారం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు లేఖ రాశారు.

ఈ నెల 20న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
విజేత 70 ఎ/సి - బోరబండ | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
AMB ఎఎంబి - గచ్చిబౌలి | ఎఎఎ - అమీర్‌పేట్ | లక్ష్మీకళ - మూసాపేట్
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | సుధ - శాలిబండ | ఏషియన్‌రాశిక - కాప్రా
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | టివిఎస్‌ఆర్ ఎ/సి - కొంపల్లి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | ఐనాక్స్ - బంజారాహిల్స్ | మిరజ్ సినిమాస్ - ఐడిఏఎల్
PVR గలేరియా - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | మిరజ్ సినిమాస్ - చందానగర్
PVR సివిఆర్ - ఎర్రమంజిల్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR సివిఆర్ - మూసారంబాగ్ | సత్యనెక్సిస్ మాల్ - కూడిగూడ | లక్ష్మీపరిణయ - మియాపూర్
PVR ప్రెస్టిజ్ ఫ్రైమ్ - గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | AMB ఎఎంఆర్ - మౌలాలి | టివోలి - సికింద్రాబాద్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ | పిసీమార్ట్ - ఆర్.సి.పురం
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | షా కాంప్లెక్స్ - చింతల్
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ 35 - అంబర్‌పేట్
SVC శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్ | స్వప్న కాంప్లెక్స్- కాటేదాన్
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ | శ్రీకృష్ణ కళామందిర్ - ఉప్పల్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్

వరంగల్ జిల్లా: ఏషియన్ జెమిని - వరంగల్; వెంకట్రామ ఎ/సి - వరంగల్; పివిఆర్ యస్2 - వరంగల్; ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ; ముకుంద్ - మహబూబాబాద్
ఖమ్మం జిల్లా: సాయిరామ్ ఎ/సి - ఖమ్మం; విజయ్‌భాస్కర్ - భద్రాచలం; విశ్వరూప - కొత్తగూడెం; తార ఎ/సి - పాల్వంచ; బాలాజీ ఎ/సి - సత్తుపల్లి; సీతారామ - మణుగూరు; లక్ష్మీ 70 ఎ/సి - కల్లూరు
కరీంనగర్ జిల్లా: ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్; మమత ఎ/సి - కరీంనగర్; ముక్తా ఎ2 శ్రీనివాస - కరీంనగర్; SVC ప్రతిమా - కరీంనగర్; బాలాజీ ఎ/సి - జగిత్యాల; నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల; అన్నపూర్ణ - జమ్మికుంట; శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్; యస్ఆర్ సినిమాస్ - మంథాని
నిజామాబాద్ జిల్లా: ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్; నటరాజ్ - నిజామాబాద్; పివిఆర్ వేణు - నిజామాబాద్; లలిత ఎ/సి - నిజామాబాద్; పివిఆర్ జెఆర్ ఎ/స